# స్తెఫెను – ఒక ఆత్మపూర్ణుడైన వ్యక్తి

## పరిశుద్ధాత్ముడు మనలను మార్చి, నడిపించాలి

పిల్లలకు బోధించేవారు విధిగా H5b ని చదవాలి



**ప్రార్థన :** నీ మనసును మార్పునొందించి, నీవు క్రీస్తును పోలిఉండడానికి సహాయం చేయమని పరిశుద్ధాత్మున్ని అడుగు.

**నేపథ్యం :** తాను పరలోకానికి తిరిగి వెళ్ళిన తర్వాత తనకు బదులుగా మనతో ఉండడానికి ఒక సహాయకున్ని పంపుతానని యేసు యోహాను సువార్త 14–16 అధ్యాయాలలో చెప్పాడు. ఆయనే పరిశుద్ధాత్ముడు. పరిశుద్ధాత్మునికి యేసుక్రీస్తువలె భౌతిక శరీరంలేదు. ఆయన మనలో నివసిస్తాడు (1 కొరింథీ.6:19 మరియు యోహాను 14:17) ఆయనెక్కడున్నాడు? నీలో ఉన్నాడు. నిన్ను నడిపిస్తాడు. నీవు ఇతరులకు బోధిస్తున్నప్పుడు నీకు సహాయపడ్తాడు. ఏది తప్పో ఏది ఒప్పో నీకు చూపిస్తాడు (యోహాను 16:8–13).

**1. పరిశుద్ధాత్ముడు మనలో తన కార్యం చేసేలా ఎలా అనుకూలంగా ఉండాలో స్తెఫెను నుండి నేర్చుకోవాలి.**

**అపొస్తలుల కార్యములు 6:1–7**లో యెరూషలేము సంఘంలో స్తెఫెనుకున్న పని ఏమిటో చూడండి.

**అపొ.కా.6:3** లో ఆ పని కొరకు ఎటువంటి మనుష్యులను వారు ఏర్పరచుకొనిరి.

**అపొ.కా.6:8–16**లో స్తెఫెనుకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పిన వారెటువంటివారో చూడండి.

**అపొ.కా.7**వ అధ్యాయంలో స్తెఫెను చేసిన బోధ ద్వారా ఇశ్రాయేలు చరిత్రను మరొకసారి మననం చేసుకొండి.

**అపొ.కా.7:57–59**లో స్తెఫెను మాటలకు నాయకులెలా స్పందించారో చూడండి.

**అపొ.కా.7:60**లో ప్రజల కోపానికి మరియు హింసాపూరిత నైజానికి స్తెఫెను ఏ విధంగా జవాబిచ్చాడో గమనించండి.

క్రీస్తునందు విశ్వాసముంచే మనందరి కొరకు పరిశుద్ధాత్ముడు చేసే **ఎనిమిది పనులను కనుగొనండి.**

1. మనం గ్రహించడానికి ఆయన ఎలా సహాయం చేస్తాడు యోహాను 14:26.
2. మనలను గూర్చి మనకు ఏమి చూపిస్తాడు. యోహాను 16:8.
3. మనం చేయడానికవసరమైన శక్తినిస్తాడు. అపొ.కా. 1:8.
4. ఆయన మన నిమిత్తం ఏంచేస్తాడో రోమా 8:11–14లో చూడండి.
5. ఆయన మనకేమి నిశ్చయత కల్పిస్తాడో రోమా 8:15–17లో చూడండి.
6. మన నిత్య రక్షణ కొరకు ఆయనే విధంగా సంచకరువుగా ఉన్నాడో ఎఫెసి. 1:13–14లో చూడండి.
7. మనం సేవచేయడానికి కావల్సిన శక్తిసామర్థ్యాలనాయన మనకెలా ఇస్తాడో 1 కొరింథీ. 12:1–13లో చూడండి.
8. మనలను శాశ్వతంగా ఏ స్థానంలో ఉంచుతాడో. 1 కొరింథీ. 12:13లో చూడండి.

*(జవాబులు :*

*1. పరిశుద్ధాత్ముడు మనకన్ని పంగతులు బోధిస్తాడు. (మన మనసులను వెలిగిస్తాడు)*

*2. మన పాపాల విషయంలో మనలను ఒప్పిస్తాడు.*

*3. క్రీస్తు కొరకు సమర్థవంతమైన సాక్షులుగా నిలబడడానికి ఆయన మనకు శక్తినిస్తాడు.*

*4. ఆయన మనకు నూతనమైన మరియు పరిశుద్ధమైన జీవితాన్నిస్తాడు.*

*5. మనం దేవుని పిల్లలమనీ క్రీస్తుతోపాటు పరలోక మహిమకు వారసులమనీ మనకు అభయమిస్తాడు. నిశ్చయత కలిగిస్తాడు.*

*6. ఆయన మనలను ముద్రించి, మన పరలోక స్వాస్థ్యం విషయంలో నిశ్చయత కలిగిస్తాడు.*

*7. క్రీస్తు యొక్క సార్వత్రిక సంఘంలోకి మనకు బాప్తీస్మమిస్తాడు.*

*8. క్రీస్తు శరీరానికి అవసరమైన పోషణను వివిధ ఆత్మవరాల ద్వారా అందించగలుగునట్లు ఆయన మనకు వివిధ ఆత్మవరాలనిస్తాడు.*

**2. వారమంతా విశ్వాసులేం చేయాలో తోటిపని వారితో కలిసి ప్రణాళిక సిద్ధం చేయండి.**

- వారు నిజంగా పరిశుద్ధాత్మను పొందారో లేదో కచ్చితంగా చెప్పలేని విశ్వాసుల ఇండ్లను దర్శించండి. వారి కొరకు ప్రార్థించండి. పరిశుద్ధాత్మ నింపుదల కొరకు ప్రార్థించమని చెప్పండి.
- ఒకవేళ ఎవరైనా పరిశుద్ధాత్ముని కార్యాన్ని ఇంకా అర్థం చేసుకోనట్టయితే ఆయన మన కొరకు చేసిన 8 విషయాలను వారికి వివరించండి. (అవి పైన పేర్కొనబడ్డాయి)

**3. ఆరాధన సమయపు కార్యక్రమాన్ని మీ తోటివారితో కలిసి రూపొందించుకొండి.**

అవసరతలకు మరియు స్థానిక ఆచారాలకు సరిపోయే కార్యక్రమాలను చేయండి.

మనలను మార్చి నమ్మకమైన సేవకులనుగా చేయమని ఆరాధన సమయంలో **ప్రార్థించండి.**


గతవారంలో పరిశుద్ధాత్మ కార్యం ద్వారా సభ్యులు పొందిన స్వస్థత మరియు విజయాలను బట్టి దేవుని **స్తుతించండి.**

ఆత్మ ఫలాలను గూర్చి చర్చించండి లేదా పాడండి. సృజనాత్మకత ఉన్న వారినెవరినైనా గలతీ 5:22–23. ననుసరించి పరిశుద్ధాత్ముడు మనలో ఉత్పత్తిచేసే తొమ్మిది సుగుణాలను వివరిస్తూ ఒక పాట వ్రాయమనండి. మరొకరు దానికి అందరూ పాడగలిగిన సులభమైన రాగాన్ని కూర్చాలి.

**స్తెఫెను కథను చెప్పండి :** ఆ తర్వాత పిల్లలు దానిని నాటికగా ప్రదర్శించవచ్చు.

అపొస్తలుల కార్యములు 6, 7 అధ్యాయాలలో మీరు నేర్చుకున్న విషయాల నుండి విశ్వాసులను ప్రశ్నలడగండి.

పరిశుద్ధాత్ముడు మన హృదయాలను ఏ విధంగా మారుస్తాడో సోదాహరణగా చూపండి. ఇద్దరు పెద్దలను ఎన్నుకొని ఒకరిని “**ఆశాజీవి**” పాత్రను మరొకరిని “**గేట్ కీపర్**” పాత్రను ధరించమనండి. మొదటి వ్యక్తి తన షర్ట్ ముందు భాగంలో గబగబా ఒక పాము బొమ్మను గీయాలి. ఈ బొమ్మను కాగితంపై గీసి కాగితాన్ని హృదయాకారంలో కత్తిరించాలి.



**గేట్ కీపర్ :** ఒక పక్కకు నిలబడి గట్టిగా మాట్లాడాలి.

**ఆశాజీవి :** గేట్ కీపర్ వద్దకెళ్ళి తన షర్ట్ మీది పాము బొమ్మ అందరికీ కనబడేలా నిలబడి “గేట్ కీపర్‌గారూ నన్ను పరలోకరాజ్యంలోకి వెళ్ళనివ్వండి”.

**గేట్ కీపర్ :** ఆశాజీవి గారూ మీరా దుష్ట విషయాన్ని మనసులో ఉంచుకొని లోపలికి ప్రవేశించలేరు.

**ఆశాజీవి :** కాని నా హృదయంలోని పాపాలను నేనెలా బయటికి తేగలను?"

**గేట్ కీపర్ :** 1 యోహాను 1:7–9 వచనాలను గట్టిగా చదవాలి.

**ఆశాజీవి :** నేను నా పాపాలను ఒప్పుకొంటున్నాను. నన్ను క్షమించమని యేసు ప్రభువును కోరుతున్నాను. (తన హృదయంపై ఉన్న పామును చూపిస్తూ) కాని ఈ అసహ్యమైన దాన్ని నేను నా హృదయం నుండి ఎలా తీసేయగలను?

**గేట్ కీపర్ :** నీ పాపాలు క్షమించబడినా, ఆ ఘటసర్పమైన సాతానును వెంబడిచాలన్న కోరిక కలిగిన నీవు పరలోకరాజ్యంలోకి ప్రవేశించలేవు. ఏ మాత్రపు దుష్ట తలంపును కూడ దేవుడు పరలోకంలో అనుమతించడు. నీ హృదయాన్ని పరిశుద్ధాత్ముడు మార్చివేసేలా ఆయన స్వాధీనంలో ఉంచు. (గలతీ 5:16–24 చదవాలి)

**ఆశాజీవి :** గేట్ కీపర్‌గారూ, నా పాపాలను తన రక్తంతో కడగమని నేను యేసు ప్రభువును వేడుకొన్నాను. ఇప్పుడు నా పాత జీవితాన్ని సిలువ వేయడానికి పరిశుద్ధాత్ముడు సహాయపడతాడు. మరియు నాలో ప్రేమ మరియు మంచితనములను పుట్టిస్తాడు. (పాము బొమ్మను దూరంగా పారేస్తాడు).

**గేట్‌కీపర్ :** పరలోకరాజ్యంలోకి ప్రవేశించు!

అందరూ కలిసి యోహాను 14:15–16 వచనాలను కంఠస్థం చేయండి.

తాము సిద్ధపర్చుకొన్న స్తెఫెను నాటికను ప్రదర్శించమని పిల్లలకు చెప్పండి. వారు తయారుచేసుకొన్న ప్రశ్నలు కూడ అడగవచ్చు.

1వ భాగం నుండి పరిశుద్ధాత్ముడు మన కొరకుచేసే ఎనిమిది అంశాలను చర్చించండి.

యేసు తాను మరణించే రోజుకు ముందు రాత్రి విచారంగా ఉన్న శిష్యులతో వారిని వదిలి తాను వెళ్ళిపోబోతున్నానని చెప్పాడు. అని వివరించండి. ఆ తర్వాత ఒకవేళ మీరు అధికంగా ప్రేమించే వ్యక్తి మిమ్మల్ని వదిలి పోబోతున్నట్టయితే మీకెలా అనిపిస్తుంది? అని అడగండి.

పరిశుద్ధాత్మునితో యేసు ప్రభువు యొక్క సారూప్యతను వివరించండి. చదవండి యోహాను 14:15–17.

- తాను వారిని ఒంటరిగా వదిలి వెళ్ళననీ, వారి కొరకు ఆదరణకర్తను పంపిస్తాననీ యేసు చెప్పాడు.
- నేను మిమ్మును అనాథలనుగా విడువను. మీ దగ్గరకు వస్తాను" అని యేసు వాగ్దానం చేశాడు. (యోహాను 14:18)
- యోహాను 16:13–15 చదవండి. యోహాను 10:30లో "నేనును తండ్రియు ఏకమై యున్నాము" అని యేసు చెప్పాడు. "నేనును పరిశుద్ధాత్ముడును ఏకమై ఉన్నాము" అని కూడ ఆయన చెప్పవచ్చు. తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు మరియు పరిశుద్ధాత్ముడు వేరు వేరు వ్యక్తులైనప్పటికీ ఏకత్వము కలిగి త్రిత్వములో ఒక్కరుగా ఉన్నారు.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి పాతనిబంధన యాజకులు ప్రత్యక్ష గుడారంలో దేవుని సన్నిధిలో బల్లమీద ఏ విధంగా సన్నిధి రొట్టెలనుంచేవారో వివరించండి. (నిర్గమ 25:30) ఇప్పుడు కూడా మనం దేవుని సన్నిధిలో రొట్టెను తింటాం. మళ్ళీ పరలోకంలో "గొర్రెపిల్ల వివాహోత్సవం"లోనూ తింటాం.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net